ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -292 పేజీలు - 08 వెల - 04/- గురువారం 4 సెప్టెంబర్ 2025






## ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్



పి.జయప్రకాష్ నారాయణ.
ఏపీ రాష్ట్ర అధ్యక్షులు.

లెజెండ్ శీను
నంద్యాల జిల్లాఅధ్యక్షులు.

# సి.ఈ.డి.ఎం ఉచిత శిక్షణతో మెగా డి.ఎస్.సి లో సత్తా చాటిన మైనారిటీలు

**152 మంది మైనారిటీలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు**

**పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీలకు ఉచిత శిక్షణ**

**ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి సెప్టెంబరు 3ఆంధ్ర ప్రగతి**

కేంద్ర, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్(సిఈడియం) ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డి ఎస్ సి లో సిఈడిఎం ద్వారా శిక్షణ తీసుకొని 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం1994లో తెలుగుదేశం ప్రభుత్వం సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం లలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు కూడా నిర్వహించబడుతున్నాయ ని పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సంసిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఉన్న నైపుణ్యమైన సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఇటీవల కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విడుదల చేసిన మెగా డిఎస్సీ పరీక్షలకు సిఈడిఎం పర్యవేక్షణలో 1780 మంది మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో 1200 మందికి పైగా అభ్యర్థులు అర్హత మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని, విజయం సాధించిన 152 మంది మైనారిటీ అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన కు హాజరై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధం గా ఉన్నారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సిఈడిఎం ద్వారా ఉచిత శిక్షణను వినియోగించుకొని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 152 మందికి మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో త్వరలో సన్మానించబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఈడియం ను మరింత సమర్దవంతం గా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలను కార్యాచరణ బద్ధంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు, ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వము కట్టుబడి ఉందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

**పుకార్లను నమ్మకండి..**

**మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్**



న్యూయార్క్, **సెప్టెంబర్ 3 ఆంధ్ర ప్రగతి** :ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

# కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

**మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య**

హైదరాబాద **సెప్టెంబర్ 3 ఆంధ్ర ప్రగతి** కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

------------

# 200 కోట్ల యూరియా స్కామ్

**చంద్రబాబు ప్రభుత్వంపై కాకాణి ఫైర్**



నెల్లూరు, **సెప్టెంబర్ 3 ఆంధ్ర ప్రగతి**

యూరియా పేరుతో భారీ స్కామ్ జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన. చంద్రబాబు మాటలు ప్రకటనలకే పరిమితం .. యూరియా కొరత ఉండదని రైతులు ఆందోళనలు చేస్తున్నా.. చర్యలు శున్యం అన్నారు.. క్షేత్రస్థాయిలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు ఎదుర్కొంటు-న్న సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి క్యాజువల్ గా అనిపిస్తుందని మండిపడ్డారు.. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడితే తప్పేంటని అవమానకరంగా అచ్చెన్నాయుడు మాట్లాడటం దారుణం అన్నారు.. రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రైవేట్ డీలర్లకు యూరియా ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు.. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించకపోవడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు.. యూరియా పేరుతో భారీ స్కాం జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని ఆరోపించారు.. 270కి రావాల్సిన బస్తా యూరియా.. 400 నుంచి 600 ధర పలుకుతుంది.. రైతులకు యూరియా అందించడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని ఫైర్ అయ్యారు.. ఈ పరిస్థితిపై చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలన్నారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

---

# భగ్గుమంటున్న బంగారం ధరలు

**లక్షా పదివేల దిశగా పరుగులు**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 3ఆంధ్ర ప్రగతి** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె-న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

--------------

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

**చంద్రబాబు ఉంటే కరువు లేదంటే..అదంటే అతివృష్టి**

**సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు**

**కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు**

**కాకినాడ సెప్టెంబర్ 3ఆంధ్ర ప్రగతి**

ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు.



9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ-సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# నెలాఖరుకు నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**

అమరావతి, **సెప్టెంబర్ 3 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరుకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టు-దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటు-వంటి అవినీతి, ఇబ్బందులు చోటు-చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ



మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడిందని మరియు దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి అంచనా వేశామన్నారు. ??ఖరీఫ్ సీజన్లో పండినటువంటి ప్రత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద ప్రత్తిని కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేయాలని ఇందుకోసం తగిన చర్యలను చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -292 పేజీలు - 08 వెల - 04/- గురువారం 4 సెప్టెంబర్ 2025

## భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

: ట్రంప్ ఘాటు వ్యాఖ్యలు

చైనా, బ్రెజిల్ కూడా భారీగా సుంకాలతో విరుచుకుపడుతోందన్న ట్రంప్

తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అధిక టారిఫ్ విధిస్తున్నాయని విమర్శ

అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆరోపణ



2లో.

## ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

ఉగ్రవాదంపై భారత్ పోరాటాన్ని జర్మనీ అర్థం చేసుకుంది: జైశంకర్

ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ

ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం

మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ సహకారం

భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందంపై చర్చలు



2లో.

## అనంతలో డిస్నీ వరల్డ్..



### ఏపీ టూరిజంపై సీఎం చంద్రబాబు మెగా ప్లాన్

టెంపుల్ టౌన్స్‌లో హెూమ్ స్టేలు...

పర్యాటకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సీఎం చంద్రబాబు

పర్యాటక రంగంపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి,, **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి సరికొత్త రూపునిచ్చి, ప్రపంచ పటంలో రాష్ట్రానికి ప్రత్యేక స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, అనంతపురంలో ప్రపంచ ప్రఖ్యాత 'డిస్నీ వరల్డ్ సిటీ' ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, ఆ సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రూపొందించాల్సిన కార్యాచరణపై బుధవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు కేవలం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం మాత్రమే కాకుండా, వారికి మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంపై కూడా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# పంచాయితీల బలోపేతానికిచర్యలు

### ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన

### 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు





అమరావతి,, **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి** :స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ పక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు



## ఇకపై రెండే జీఎస్టీ శ్లాబులు..

5, 18 శాతం చొప్పున రెండే పన్ను రేట్లు

కీలక నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ కౌన్సిల్..

కొన్ని వస్తువులు చౌక, కొన్ని ప్రియం!

షాంపూ, టూత్‌పేస్ట్ వంటి పర్సనల్ కేర్ వస్తువులపై పన్ను తగ్గింపు

పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలపై భారీగా పన్ను పెంపు

నమ్‌కీన్‌లు, భుజియా వంటి స్నాక్స్ ధరలు తగ్గనున్నాయి

2లో.

## కనీసం ఒక యూరియా బస్తా అందించలేరా?...

ఏపీలో యూరియా కొరత తీవ్రంగా ఉందంటూ జగన్ ట్వీట్

చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు

బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు ఎరువుల అమ్ముతున్నారని ఆరోపణ



అమరావతి,, **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం... మిగతాది 2లో...

## అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం..

శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

6.8 ఎకరాల్లో 58 అడుగుల కాంస్య విగ్రహం, ఆడిటోరియం నిర్మాణం

స్మృతివనం కు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్న మంత్రి


తొలి విరాళంగా రూ.కోటి ప్రకటించిన టీజీవీ గ్రూప్

2లో.



## కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి

కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్



2లో.

## ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుంది

### అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు!: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

టీడీపీ చాలామందికి అవకాశాలు కల్పించిందన్న రేవంత్ రెడ్డి

అలాంటి పార్టీ ఈరోజు తెలంగాణలో సమస్య ఎదుర్కొంటోందన్న సీఎం

మహబూబ్ నగర్, **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదని, పూర్తిగా కనుమరుగవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. మిగతాది 2లో...



## ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..



2లో.

- హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత
- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని అని మండిపాటు
- కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీస్తున్నారని వ్యాఖ్య

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం..

## శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్



అమరావతి,, **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకార్థం రాజధాని అమరావతిలో స్మృతివనం ఏర్పాటు కానుంది. తుళ్లూరు-పెదపరిమి మధ్య ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల స్థలంలో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ స్మృతివనంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, మ్యూజియం, మినీ థియేటర్ నిర్మించనున్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగా పెట్టి కోట్లాది మంది తెలుగువారికి ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. "గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెస్తే, పొట్టి శ్రీరాములు తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రం సాధించారు. అందుకే ఆయనను 'ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్' అని పిలుస్తారు" అని లోకేశ్ గుర్తుచేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ఆయన 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసినందుకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పాదయాత్ర సమయంలో ఆర్యవైశ్య సోదరులకు ఇచ్చిన హామీ మేరకు ఈ స్మృతివనం నిర్మాణానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, ఈ బృహత్కార్యానికి తమ టీజీవీ గ్రూప్ తరఫున తొలి విరాళంగా రూ.కోటి అందిస్తున్నట్లు ప్రకటించారు. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ, స్మృతివనం నిర్మాణానికి సీఆర్డీఏ తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ మాట్లాడుతూ, రాబోయే ఏడాది మార్చి 16వ తేదీ నాటికి విగ్రహాన్ని ఆవిష్కరింపజేస్తామని మాట ఇచ్చారు. అనంతరం మంత్రి లోకేశ్, పొట్టి శ్రీరాములు వారసులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..

## ● హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించారు. తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు.ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావుపై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్, హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లారని... ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని... రేవంత్ కు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేచిందని తెలిపారు. నాశనం చేయడమే హరీశ్ రావు పని అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని... బబుల్ షూటర్ అని విమర్శించారు. ఆయనే సమస్యను సృష్టించి, ఆ సమస్యను ఆయనే పరిష్కరించినట్టు బిల్డప్ ఇస్తారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడూ కేసీఆర్, కేటీఆర్ లనే టార్గెట్ చేస్తారని... హరీశ్ రావును ఒక్క మాట కూడా అనరని అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి

## కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్

**సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు.ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు.తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు.

# ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)
తెలుగుదేశం పార్టీ విషయంలో కేసీఆర్ అనుసరించిన వైఖరే బీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు."తెలుగుదేశం పార్టీ ఒక అద్భుతమైన పార్టీ. ఎందరికో అవకాశాలు కల్పించిన పార్టీ. కొందరు చేసిన కుట్రల వల్ల ఆ పార్టీ ఈ రోజు తెలంగాణలో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇన్ని దుర్మార్గాలకు పాల్పడిన మీరు (కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇక ఎలా మనుగడ సాగిస్తారు? ప్రకృతి ధర్మం అనేది ఉంటుంది. అది మిమ్మల్ని శిక్షిస్తుంది" అని అన్నారు.ఒకప్పుడు ఏ పార్టీని బతకనీయకుండా, ఎవరూ రాజకీయం చేయకూడదని అక్రమ కేసులు పెట్టిన వారు ఇప్పుడు వారిలో వారే తన్నుకు చస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. వారిని ఎవరూ కొట్టాల్సిన అవసరం లేదని, వారే ఒకరినొకరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విపరీతంగా అవినీతి సొమ్ము పోగుబడటంతో, పంపకాల విషయంలో కుటుంబ పంచాయతీ బయటపడిందని ఆయన అన్నారు.ఐ

# భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

## : ట్రంప్ ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
తమపై పలు దేశాలు సుంకాలు విధిస్తూ చంపేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. "చైనా సుంకాలతో చంపేస్తోంది. భారతదేశం కూడా టారిఫ్ లతో మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీగా సుంకాలు విధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, టారిఫ్‌ల గురించి తనకు తెలిసినంతగా మరే దేశానికి అర్థం కాదని అన్నారు. భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించడాన్ని ఆయన సమర్థించుకున్నారు.
తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్ విధిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని ఆయన అన్నారు. తాను తీసుకున్న చర్యలతో ఆయా దేశాలు టారిఫ్‌లపై దిగి వస్తున్నాయని తెలిపారు.ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆయన ఆరోపించారు. తాను చర్యలు తీసుకోకపోతే వారు దిగి వచ్చేవారు కాదని అన్నారు. అందుకే సుంకాలు ఉండాలని, తద్వారా ఆర్థికంగా బలపడతామని ఆయన వ్యాఖ్యానించారు. వివిధ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీల్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ స్పందించారు. ఈ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ఇకపై రెండే జీఎస్టీ శ్లాబులు..

## 5, 18 శాతం చొప్పున రెండే పన్ను రేట్లు

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
సామాన్యులకు ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్నుల శ్లాబులను హేతుబద్ధీకరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో ఇకపై కేవలం రెండే శ్లాబులు అమలు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం, 12 శాతం, 28 శాతం శ్లాబులను రద్దు చేసి, కేవలం 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించనున్నారు.ఈ మార్పుల వల్ల ప్రజలు నిత్యం వినియోగించే అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ముఖ్యంగా హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, డెంటల్ ఫ్లాస్ వంటి పర్సనల్ కేర్ ఉత్పత్తులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అదేవిధంగా, నమ్‌కీన్‌లు, భుజియా, మిక్చర్లు, ఇతర రెడీ-టు-ఈట్ ప్యాకేజ్డ్ స్నాక్స్‌పై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఇవి మరింత అందుబాటు ధరల్లోకి రానున్నాయి. మరోవైపు, కొన్ని వస్తువులపై ప్రభుత్వం పన్ను భారాన్ని భారీగా పెంచింది. సిగార్లు, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై పన్నును 28 శాతం నుంచి ఏకంగా 40 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే, చక్కెర లేదా ఇతర స్వీటెనర్లు కలిపిన అన్ని రకాల పానీయాలు, ఏరియేటెడ్ వాటర్స్‌పై కూడా పన్నును 28 శాతం నుంచి 40 శాతానికి పెంచారు. సేవలపై చేసిన మార్పులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని కౌన్సిల్ స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 3,ఆంధ్ర ప్రగతి**
ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు.జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు.
ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

# కనీసం ఒక యూరియా బస్తా అందించలేరా?...

(మొదటి పేజీ తరువాయి)
రైతులకు కనీసం ఒక యూరియా బస్తాను కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు యూరియా బస్తా కోసం రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో ఉల్లి, చీనీ, మినుము వంటి పంటల ధరలు కూడా పతనమై రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని అన్నారు.రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ నడుస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రూ. 267లకే దొరకాల్సిన యూరియా బస్తాను ప్రైవేటు వ్యాపారులు అక్రమంగా నిల్వ చేసి, రూ. 200లు అదనంగా వసూలు చేస్తూ అమ్ముకుంటున్నారని తెలిపారు. అక్రమ నిల్వలపై ఎలాంటి తనిఖీలు లేవని, బాధ్యులపై చర్యలు శూన్యమని విమర్శించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు భరోసా కేంద్రాలకు సరైన కేటాయింపులు జరపకపోవడమే ఈ సంక్షోభానికి కారణమని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకే నేరుగా ఆర్‌బీకేల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను సరఫరా చేశామని జగన్ గుర్తుచేశారు. మార్కెట్ ధర కంటే రూ. 50 తక్కువకే రైతులకు అందించామని, ప్రస్తుత ప్రభుత్వం ఆ పనిని ఎందుకు చేయలేకపోతోందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# పంచాయితీల బలోపేతానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)
బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థ వంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.
ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటు-ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది.
అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లు-గా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు- ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లు-గా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు-, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు- ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనంతలో డిస్నీ వరల్డ్..

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలో పర్యాటకుల బస కోసం గదుల కొరత లేకుండా చూడాలని, 2026 మార్చి నాటికి 10 వేల గదులు, 2029 నాటికి ఏకంగా 50 వేల గదులు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. ఈ లక్ష్య సాధన కోసం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా తిరుపతి సహా ఇతర ప్రసిద్ధ ఆలయ నగరాల్లో 'హోమ్ స్టే' విధానాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలిపారు. కోనసీమ సహజ సౌందర్యాన్ని, గ్రామీణ వాతావరణాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా అక్కడ ప్రత్యేక హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసాంధ్రులను (ఎన్ఆర్ఐ) కూడా భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ హోమ్ స్టేలు తప్పనిసరిగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా వినూత్న ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో, చింతపల్లిలో ఎకో టూరిజం ప్రాజెక్టు, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖపట్నంలో డాల్ఫిన్ షో వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గండికోట, తైడ, అరకు, సూర్యలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్ సిటీలను వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. చారిత్రక కొండపల్లి ఖిల్లా వంటి కట్టడాలను ప్రైవేటు సంస్థలు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. రాజమండ్రిని ఒక ప్రత్యేక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, చారిత్రక హేవ్లాక్ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా మలిచే 'అఖండ గోదావరి' ప్రాజెక్టును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. స్వదేశ్ దర్శన్, ప్రసాద్ వంటి పథకాల కింద చేపట్టిన బొర్రా గుహలు, సింహాచలం, అన్నవరం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 4 సెప్టెంబర్ 2025

## నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

# మాతృభూమికి స్వరార్చన కార్యక్రమం.

### మాతృభూమికి కళార్చన మూడవరోజు పాటల పోటీల నిర్వహణ.

### అలరించిన చిన్నారుల గానాలాపాన.



దేశభక్తి బృంద గీతం పాడుతున్న బాలికలు



బృంద గీతం ఆలాపిస్తున్న బాలలు



వాద్య సంగీతం పోటీలో కీ బోర్డ్ ప్లే చేస్తున్న విద్యార్థి



వాద్య సంగీత పోటీలో గిటార్ ప్లే చేస్తున్న విద్యార్థి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**
కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం సబ్ జూనియర్, జూనియర్ పాఠశాల విద్యార్థులకు, బుధవారం సీనియర్ విభాగంలో శాస్త్రీయ,జానపద, సాధారణ,దేశభక్తి విభాగాలలో సోలో,మరియు బృంద గాన పాటల పోటీలు నిర్వహించారు. చిన్నారులు తమ గాన కళతో మాతృభూమికి స్వరార్చన చేశారు. పాల్గొన్న బాలలందరూ తమ గానంతో ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఉత్తేజపూరితమైన దేశభక్తి పాటలు, చక్కటి గానాలాపనలతో శాస్త్రీయ గీతాలు, పల్లె జీవితాలకు అద్దం పట్టే జానపద పాటలు విశేషంగా అలరించాయి. వాద్య సంగీత పోటీలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సీతమ్మ ,లక్ష్మీ కల్యాణి, వ్యవహరించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు , కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు నీలకంఠమాచారి, కార్యాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పోటీలను పర్యవేక్షించారు.

**గురు వారం నిర్వహించే పోటీలు**
గురువారం 4 వ తేదీ న నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ బాలలకు ఆంగ్ల రైమ్స్ పోటీలు రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో, సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో తెలుగు పద్య పఠనం పోటీలు ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు.

**తెలుగేతర పదాలు వాడకుండా పూర్తి తెలుగు ఉపన్యాస పోటీ విజేతలు**
అప్పటికప్పుడు ఇచ్చిన అంశమైన స్నేహబంధం పై తెలుగేతర పదాలు వాడకుండా పూర్తి తెలుగు లో మాట్లాడే పోటీలోఆల్ సుమయ, సాయి వర్షిని, దీక్షా రెడ్డి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా, పి.సరయు స్పెషల్ జూరి బహుమతి సాధించింది. ఈ పోటీలకు తెలుగు అధ్యాపకులు డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు,నరేంద్ర న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.


## బేతంచెర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.

**అన్నదాత సుఖీభవ పథకానికి వచ్చిన అర్జీలు పెండింగ్ ఉండరాదు.**

**పిజిఆర్ఎస్ అర్జీలను దరఖాస్తుదారునితో మాట్లాడి క్లియర్ చేయాలి.**

**క్యాస్ట్ సర్టిఫికెట్లకు వచ్చిన దరఖాస్తులు పెండింగ్ ఉండరాదు.**

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల, సెప్టెంబర్ 3:**
జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, బుధవారం బేతంచెర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ.... మండలంలోని ప్రజలు వివిధ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయానికి వస్తుంటారని కార్యాలయ సిబ్బంది రెవెన్యూ అంశాలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలు పరిష్కరించే సమయంలో సంబంధిత అర్జీదారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు ఎట్టి పరిస్థితులలో పెండింగ్ ఉండరాదన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపి పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.
కుల ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు ఎలా క్లియర్ చేస్తున్నారని వీఆర్వో, ఆర్ఐ లాగిన్ లను పరిశీలించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ అంశాలకు సంబంధించిన పలు రికార్డులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి తహసిల్దార్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమణి, ఆర్ ఐ, విఆర్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాకు 9300 మెట్రిక్ టన్నుల యూరియా రాక.

**సెప్టెంబర్ 4న 2600, 5న 2600, 10న 2600, 13న 1500 మెట్రిక్ టన్నుల యూరియా రాక.**

**యూరియా సమస్యలపై కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 08514- 293903 ఏర్పాటు.**

**ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది.**

**యూరియా పంపిణీ పటిష్టంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రజలకు నంద్యాల సెప్టెంబర్ 03:**
ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అవసరాలకు మించి యూరియా కేటాయింపుచేయబడింది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి రైతులకు యూరియా అవసరాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో పాటు జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జేసి సి. విష్ణు చరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ యూరియా కొరత లేకుండా చేస్తున్నామన్నారు. అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సకాలంలో యూరియా అందాలన్నారు. ఎరువులు స్మగ్లింగ్ చేస్తే కఠినంగా ఉంటామని, పది రోజుల్లో 25 వేల మెట్రిక్ టన్ల యూరియా సరఫరా చేశామని పేర్కొన్నారు. రెండు పంటలు వేయడంతో యూరియా వాడకం పెరిగింది. యూరియా అందుబాటుపై కొంతమంది కావాలని విషప్రచారం చేస్తున్నారని, అయితే అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్న విషయంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఎరువులు పక్కదారి పట్టకుండా అక్రమంగా తరలిపోకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 1న ఒరిస్సా పోర్టు నుంచి బయలుదేరిన 2600 మెట్రిక్ టన్నుల యూరియా నేడు జిల్లాకు చేరాల్సి ఉందని... ఇది రేపు ఉదయానికి జిల్లాకు చేరుతుందన్నారు. ఈ మేరకు, సెప్టెంబర్ 4న 2600 మెట్రిక్ టన్నులు, 5న 2600, 10న 2600, 13న 1500 ం మొత్తంగా 9300 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదని తెలిపారు. ఈనెల 4, 5 తేదీల్లో జిల్లాకు వచ్చే 5200 మెట్రిక్ టన్నులలో 3500 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాల్లో , 1700 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంటాయి. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా పంపిణీని పటిష్టంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను అక్రమంగా తరలించకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. యూరియా సరఫరా/పంపిణీపై ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే, నంద్యాల కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08514-293903 కు సమాచారం అందించవచ్చునన్నారు. ఈ కంట్రోల్ రూమ్ సెప్టెంబర్ 4 నుండి ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేస్తుంది. యూరియా అందుబాటుపై రైతులు ఎవ్వరు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన దాల్సిన అవసరం లేదని, రైతులందరూ ఈ విషయంలో సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... యూరియా పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఎవరైనా అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసు శాఖ ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని యూరియా పంపిణీ సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొలంబడితో అధిక దిగుబడులు.




**ఆంధ్ర ప్రగతి మహానంది, సెప్టెంబర్ 03:** పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందే విషయాలు తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బి . నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో మేలైన సాగు యాజమాన్య పద్ధతులపై ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పొలంబడి ద్వారా రైతులతో పురుగుమందులు లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేయించి వారికి సేంద్రీయ స్కోప్ సర్టిఫికెట్ వచ్చే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రతివారం రైతులు ఈ పొలంబడిలో పాల్గొనాలన్నారు. వరిలో సాగులో సూడోమోనాస్ అనే జీవ సిలింద్రనాసిని ని ముందు జాగ్రత్తగా పిచికారి చేయుట ద్వారా అగ్గి తెగులు రాకుండా నివారించుకోవచ్చని, దీనిని వాడేటప్పుడు వేరే రసాయనాలతో కలిపి వాడరాదని రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. రైతులకు ముందస్తు బ్యాలెట్ బాక్స్ పరీక్షను నిర్వహించి వారికి పంట సాగు పద్ధతులపై ఉన్న అవగాహన గురించి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ లో చదరపు మీటరుకు 33 వరి దబ్బులు ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేశారు. వరి గట్ల పైన కందులు , నువ్వులు లాంటివి వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని, గట్లపైన బంతి మొక్కలను నాటుట ద్వారా మిత్ర పురుగులు ఆకర్షించడానికి దోహదపడతాయన్నారు. వరి నారు కొనలు తుంచి నాటుటద్వారా కాండం తొలుచు పురుగు గుడ్లను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి మంజుల, బనానా ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మయ్య, సీఈఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు ప్రతీక.

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 03:**భారతీయ సంస్కృతీ సాంప్రదాయలకు గణేష్ ఉత్సవాలు ప్రతీక అని, భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వినాయక చవితి పండుగ, విశేషపూజల అనంతరం గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని చిన్న అమ్మవారి శాల ఎదురుగా ఉన్న మెంజిన్ బజార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ ఉత్సవ విగ్రహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెంజిన్ బజార్ గణేష్ యూత్ సభ్యులు లగిశెట్టి విశ్వనాథం, కిషోర్, ఆనంద్, మంజు, సతీష్, పవన్ లు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి పురోహితులచే ఉత్సవ గణనాథునికి విశేషపూజలు చేయించారు. ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు భవిష్యత్ తరాల కోసం నేటి యువత కాపాడుకోవాల్చిన బాధ్యత ఉందన్నారు. ఈ పూజల్లో రాయలసీమ ఉద్యమ నాయకులు రాథోడ్ సీమ కృష్ణ, సురేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంజుమన్ ఆధ్వర్యంలో నిర్వహించే ముస్లీం సాముహిక వివాహాలకు దరాఖాస్తులు చేసుకోండి.

**వధువుకు రు.50,000/- బహుకరణ.**

**-నశ్యం అబ్దుల్ ఖుద్దూస్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**
నంద్యాల అంజుమన్ సంస్థ ముస్లిం సమాజం కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం విదితమే. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరంలో రెండవ విడత పేద ముస్లిం యువతులకు సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నివసిస్తూ అంజుమన్ షాది ఖానా లో సామూహిక వివాహాలు చేయగోరు పేద ముస్లిం వధువుకు 18, వరుడికి 21 సంవత్సరాలు ఉన్నవారు దరాఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంజుమన్ షాది ఖానా లో ఉచిత దరాఖాస్తులు పొంది, వధువరుల ఆధార్, రెండేసి పాస్ పోర్ట్ ఫోటోలు, అమ్మాయి బ్యాంక్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి 5,అక్టోబర్ లోపు అంజుమన్ ఆఫీసులో ఇవ్వాలని, సామూహిక వివాహాలు 12, అక్టోబర్ '25 ఆదివారం ఉంటాయని ఖుద్దూస్ తెలిపారు. పేద తల్లితండ్రులు తమ అమ్మాయిల వివాహాలు అంజుమన్ లో చేయుటకు ముందుకు రావాలని, నిఖా ఖర్చులు భరించి వధువుకు రూ. 50,000/- నగదు చెక్కు వివాహం రోజే బహూకరించునున్నట్లు అంజుమన్ అధ్యక్షులు ఖుద్దూస్ తెలిపారు.

## నందిగామలో కరెన్సీ గణపతి..

**రూ.3.10 కోట్ల నోట్లతో అలంకరణ**



నందిగామ **సెప్టెంబర్ 3 (గుడివాడ మెయిల్):**
ఆంధ్రప్రదేశ్ లోని నందిగామలో వినాయకుడిని నిర్వాహకులు కరెన్సీ నోట్లతో అలంకరించారు. స్థానిక వాసవి మార్కెట్ గణపతి మండపంలో ఏర్పాటు చేసిన గణేషుడి విగ్రహాన్ని రూ. 3.10 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. విగ్రహంతో పాటు మండపానికి కరెన్సీ నోట్లను వేలాడదీశారు. కమిటీ 43వ వార్షిక ఉత్సవాల సందర్భంగా ఈ అలంకరణ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దీంతో కరెన్సీ నోట్ల అలంకరణలో ఉన్న వినాయకుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రజా సంఘాల నాయకులను బెదిరిస్తే పుట్టగతులు ఉండవు.

**సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి కి బేషరతు గా క్షమాపణలు చెప్పాలి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**



సిపిఎం రాష్ట్ర నాయకులుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ని పార్టీ రంగులు మార్చే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అసభ్య పదజాలంతో మాట్లాడదాం దుర్మార్గమని అసభ్య పదజాలంతో మాట్లాడిన తనకు ఓట్లేసిన రైతుల కడుపు కొడుతూ సోలార్ యాజమాన్యానికి తొత్తుల వ్యవహరిస్తున్న గుమ్మనూరు జయరాం. సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి కి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు పరిశీలించడానికి పోయిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి ని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇష్టం వచ్చినట్లు అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం ఇది సరైన పద్ధతి కాదని, నిత్యం రైతు సమస్యల కోసం పోరాటం చేస్తూ సోలార్ పరిశ్రమ తీసుకున్న భూములకు రైతులకు సరైన నష్ట పరిహారం అందించకుండా అక్కడ రైతులను సోలార్ పరిశ్రమ యాజమాన్యంఇబ్బంది పెడుతుంటే పరిశీలించడానికి పోయిన ప్రభాకర్ రెడ్డి ని నోటికి వచ్చినట్లు తిట్టడం ఇది మంచి పద్ధతి కాదని, చేతనైతే రైతులు ఇబ్బంది పడకుండా నష్టపరహారం అందించాలని రైతుల భూముల్ని పరిశీలిస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అక్కడ భూముల్ని పరిశీలించడం వలన గుమ్మనూరు జయరాం బాగోతం పడుతాదని భయపడుతున్నాడని ఏదైనా రైతులకు మంచి చేయాలని ఉంటే సోలార్ భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందించి అండగా ఉండాలని కానీ నువ్వు అవేం చెప్పకుండా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన మాటల దాడి చేయడం ఇది దుర్మార్గమైన చర్య అని ఇలాంటి పద్ధతి వల్ల సూర్యుని పైన ఉమ్మి వేయడం నట్లే ఉంటుందని గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆలూరు ఎమ్మెల్యే మంత్రిగా అక్కడ ప్రజలను ఎంత ఇబ్బందులకు గురిచేసాడో రాష్ట్రమంతటా తెలుసు అవన్నీ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తెలుసు అందుకే నీ మంత్రి పదవి కూడా పీకేసినారు, ఆలూరు నియోజకవర్గం లో ఈసారి గెలవలేనని చెప్పి ఏదో కూటమి ప్రభుత్వంలో చేరి గుంతకల్లు స్థానంలో గెలిచడం జరిగిందని ఊరు మారిన బుద్ధి మారదని అన్నట్టు గుంతకల్లు నియోజకవర్గం లో సోలార్ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నావని మరి ఈసారి గుంతకల్లు ప్రజలు తరిమికొట్టితే ఎక్కడ పోటీ చేస్తావో చూసుకో, కాబట్టి నిత్యం రైతాంగ ప్రజా సమస్యల మీద నిజాయితీగా పోరాటం చేస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి గారిని అసభ్య పదజాలం వాడినందుకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# నీతి, నిజాయితీ నిబద్ధతతో పనిచేసే టీచర్లకు మాత్రమే అవార్డులు ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**



సెప్టెంబర్ 05 తేదిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సకాలంలో పాఠశాల విధులకు హాజరై, విద్యార్థులకు నాణ్యమైన విద్యా భోధన చేసి, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న అర్హులైన వారిని గుర్తించి "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు" ప్రధానం చేయడం జరుగుతుందని ఇది చాలా అభినందనీయమని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ గతంలో అనర్హులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేసి అపహాస్యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, ఉదాహరణకు 2017 ఉపాధ్యాయుల సాధారణ బదిలీలలో స్పౌస్ కేటగిరిలో మోసాలకు పాల్పడిన వారికి పనిష్మెంట్ ఇచ్చిన కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేసి అపహాస్యం చేయడం జరిగిందని అన్నారు.

గతంలో మాదిరిగానే 05.09.2025 తేదిన ఇవ్వబోయే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో కూడా అనర్హులైన కొందరికి అవార్డులు ఇవ్వబోతున్నట్లు ఆరోపణలున్నాయని అలాంటివారిని గుర్తించి, తయారు చేసిన జాబితా నుండి తొలగించాలని నేడు కలెక్టర్, డిఇఓ లకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అవార్డుకు అనర్హులు ఎవరనగా :- (1) బయోమెట్రిక్ ఆధారంగా విధులకు సకాలంలో హాజరు కానీ వారు (2) బదిలీలలో మోసాలు చేసేవారు (3) తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగం చేసేవారు (4) తప్పుడు సర్టిఫికెట్లతో పదోన్నతి పొందిన వారు (5) తప్పులు చేసి పనిష్మెంట్లు పొందినవారు (6) రెండు పెళ్ళిళ్ళు చేసుకున్న వారు (7) విద్యార్థినులను అసభ్యంగా తాకేవారికి, (8) ఉపాధ్యాయులు భోధించే సబ్జెక్టులో 10వ తరగతి విద్యార్థులను 100% ఫెయిల్ చేసిన వారు, (9) నిధులు స్వాహా చేసిన వారు (10) పరీక్షల్లో మాస్ కాపీయింగ్ చేయించేవారికి "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేయవద్దని" విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా బయోమెట్రిక్ అటెండెన్స్ మరియు ఫేషియల్ అటెండెన్స్ ఆధారంగా స్కూల్ విధులకు సకాలంలో హాజరై, విద్యార్థులకు నాణ్యమైన విద్యా భోధన చేసి, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న "అర్హులైన వారిని మాత్రమే గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధానం చేయాలని", "అనర్హులకు అవార్డులు ప్రధానం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# గుమ్మనూరు జయరాం గారు మీరు మాట్లాడే పద్ధతి మార్చుకో..!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )సిపిఎం పార్టీ నంద్యాల పట్టణం ఒకటో పట్టణ ఏరియాలో బయటిపేట నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.పి.ఎం పార్టీ జిల్లా నాయకుడు పుల్లా నరసింహులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు పరిశీలించడానికి పోయిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి ని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇష్టం వచ్చినట్లు బండ బూతులు తిట్టడం ఇది సరైన పద్ధతి కాదని, నిత్యం రైతు సమస్యల కోసం పోరాటం చేస్తూ సోలార్ పరిశ్రమ తీసుకున్న భూములకు రైతులకు సరైన నష్ట పరిహారం అందించకుండా అక్కడ రైతులను సోలార్ పరిశ్రమ ఇబ్బంది పెడుతుంటే పరిశీలించడానికి పోయిన ప్రభాకర్ రెడ్డి ని నోటికి వచ్చినట్లు తిట్టడం ఇది మంచి పద్ధతి కాదని, నీకు చేతనైతే రైతులు ఇబ్బంది పడకుండా నష్టపరహారం అందించాలని వారు డిమాండ్ చేశారు, మాకు అర్థం కాని విషయం



ఏంటంటే రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అక్కడి భూముల్ని పరిశీలిస్తే ఏమైనా గుమ్మనూరు జయరాం గారి బాగోతం పడుతాదని భయపడుతున్నాడు ఏమో మరి,అది ముందు చెప్పాలా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు, నువ్వు ఏదైనా రైతులకు మంచి చేసి ఉంటే అక్కడ ఇదిగో మా పార్టీ తరపున సోలార్ భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందిస్తున్నామని చెప్పాలి, కానీ నువ్వు అవేం చెప్పకుండా మా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన మాటల దాడి చేయడం ఇది పద్ధతి కాదు, మేము కూడా తిట్టుతాం మాకు కూడా నోరు ఉంది, కానీ మాకు విలువలు తెలుసు కాబట్టి మంచిగా చెబుతున్నాం,అక్కడ మా రైతు సంఘం సోలార్ భూముల్లో దిగగానే నీకేమైనా భయం పట్టుకున్నదా చెప్పాలి, గుమ్మనూరు జయరాం గారు గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆలూరు ఎమ్మెల్యే గా పనిచేశావు అక్కడ ప్రజలను ఎంత ఇబ్బందులకు గురిచేసావో మాకు తెలుసు అవన్నీ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తెలుసు అందుకే నీ మంత్రి పదవి కూడా పీకేసినారు, ఆలూరు నియోజకవర్గం లో ఈసారి గెలవలేనని చెప్పి ఏదో కూటమి ప్రభుత్వంలో చేరి గుంతకల్లుకు పోయి అక్కడ పోటీ చేసి గెలిచినావు ఈసారి కూడా అక్కడ సోలార్ రైతులకు అన్యాయం చేస్తున్నావని అర్థం అవుతోంది, ఈసారి గుంతకల్లు ప్రజలు తరిమికొట్టితే ఎక్కడ పోటీ చేస్తావోచూసుకో, కాబట్టి నిత్యం రైతాంగ సమస్యల మీద నిజాయితీగా పోరాటం చేసి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన బూతులు తిట్టినందు కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు సురేష్ రమణ,విజయ్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 3:**

జిల్లాలో జల్జీవన్ మిషన్ పథకం ద్వారా జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం రాజధాని ఢిల్లీ నుంచి డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ (డిడి డబ్ల్యు ఎస్) సెక్రటరీ సుమిత్ జా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లతో జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, బండి ఆత్మకూరు, రుద్రవరం తదితర మండలాల ఎస్టీ కాలనీలలో నీటి సరఫరాకు సంబంధించి 31 పనులు ప్రోగ్రెస్ లో ఉన్నాయని వీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలన్నారు.నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# బాలల సంరక్షణ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.

**జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 3:**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలలో కనీస వసతులు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బాలల సంరక్షణ కేంద్రాలపై జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలన్నారు.ఇందులో ముఖ్యంగా విద్య, వైద్య, కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అని ప్రతి మూడు నెలలు ఒకసారి జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ తనిఖీలు చేసి నివేదికను తమకు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని లీలావతి దేవి మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం నాలుగు బాలల సంరక్షణ కేంద్రాలు బాలల న్యాయ చట్టం కింద నిర్వహించబడుతున్నాయన్నారు. బాలల






సంరక్షణ కేంద్రాలలో కనీస వసతులు విద్య, వైద్య, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ తనిఖీలు చేసి నివేదికను సమర్పించడం జరుగుతుందన్నారు.

**అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి.**

అనంతరం పోషకాహార కార్యక్రమం గురించి జిల్లా ఐ.సి.డి.ఎస్. సమన్వయ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాల సరఫరాలో ఎప్పటికప్పుడు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ లు నాణ్యతను పరిశీలించి నివేదికలను సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ జుబేదా, సంజీవరెడ్డి, స్వప్న ప్రియదర్శిని జిల్లా బాలల సంరక్షణ అధికారిని ,మెడికల్ ఆఫీసర్, సైకియాట్రిస్ట్, స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా పౌరసరఫరా అధికారి, జిల్లా మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా వైద్య శాఖాధికారి, విడిపివోలు మరియు సరఫరాదారులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ ఉపయోగించే విధానం,ప్రయోజనాలపై అవగాహన.

**వెంకటేశ్వరపురం వద్దగల ఎస్ డి ఆర్ కళాశాలలో ప్రస్తుత చట్టాలపై అవగాహన కార్యక్రమం.**

**మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:** నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం నంద్యాలలో వెంకటేశ్వరపురం వద్దగల ఎస్ డి ఆర్ కళాశాల నందు విద్యార్థులకు ప్రస్తుత చట్టాల గురించి, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ , సెల్ఫ్ డిఫెన్స్ మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది.ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అనుకోని సమయంలో ఎలాంటి ఆపద వచ్చినా ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు.ఏదైనా కొత్త ప్రదేశం వెళ్లినప్పుడు అక్కడ వన్ స్టాప్ %ఔష్ట్ఫ్%'%ం% సాయం కోరే శక్తి యాప్ లోని ఫీచర్స్ గురించి వివరించారు.ఏదైనా అపాయం వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేదుకు సెల్ఫ్ డిఫెన్స్ పై కూడా జిల్లా శక్తి టీం బుందాలు అవగాహన కల్పించడం జరుతుందన్నారు.ఎవరైనా ఈవ్ టీజింగ్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు.

ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయండి. ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930,ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 డయల్ చేయండి.చిన్నపిల్లల రక్షణ మరియు




భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ గారితో పాటు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, డిస్టిక్ హెడ్ క్వార్టర్ శక్తి టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.



# పచ్చర్ల గ్రామాన్ని ఐటిడీఏలో చేర్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 03:**

చెంచు గిరిజన ప్రజలుగా గుర్తించి ప్రభుత్వం వారు %I%- ఐ టి డి ఏ -లో చేర్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఐటిడిఏ లో చేరెందుకు గిరిజన ప్రజల కోసం ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు తెలియజేసిన పచ్చర్ల గ్రామ చెంచు గిరిజన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.పచ్చర్ల గ్రామం మా సొంత గ్రామం అని వారికోసం మా అమ్మ నాన్న ఎంతో కృషి చేశారు. ఇప్పుడు మేము చేస్తున్నాము రాబోయే రోజుల్లో కూడా మా కుటుంబం పచ్చర్ల గ్రామానికి అండగా ఉంటుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. గత ప్రభుత్వంలో- ఐ టి డి ఏ మీటింగ్ లు రెండుసార్లు నిర్వహించబడిందని కానీ సంబంధాలుగానే ఎమ్మెల్యేలు గానీ పట్టించుకోలేదని. ఈ పచ్చల గ్రామ ప్రజలందరూ మా కుటుంబం మీద పెట్టుకున్న అభిమానం నమ్మకం వమ్ము చేయకుండా ఈరోజు వారి కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి పచ్చర్ల గ్రామాన్ని - ఐ టి డి ఏ - లో చేర్చడం జరిగిందని. అలాగే ప్రతి ఒక ఇంటికి గిరి కార్డ్ ఇస్తాము అని ఆ కార్డు ఆధారంగా మీరు చెంచు గిరిజనులుగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.గతంలో చెంచులక్ష్మి సొసైటీ అని ఉండేదని ఇప్పుడు లేదని ప్రజలు తెలియజేయగా త్వరలోనే సొసైటీని మళ్లీ తీసుకొని వస్తామని గ్రామ ప్రజలందరికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట ఇచ్చారు.పొదుపు లక్ష్మి గ్రూపులో ఉన్న వారికీ నెలకు 20000 ఆదాయం వచ్చేలాగా త్వరలోనే ఆళ్లగడ్డ తాలూకాకు పరిశ్రమలు చేస్తున్నామని ప్రతి ఒక మహిళ సొంతంగా కష్టపడి కుటుంబానికి 20,000 వచ్చేలాగా చూసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చెంచుగూడెం లో పర్యటిస్తూ వారి సమస్యలు తెలుసుకుని ఇల్లు లేని వారికి ఇల్లు రోడ్లు కాలువలు ప్రతి ఒక్కటి చెంచుగూడెంకు తీసుకొని వస్తామని పచ్చర్ల గ్రామం వదిలేసి వెళ్లిపోయిన ప్రతి ఒక్కరూ మళ్లీ అదే గ్రామానికి వచ్చి ఉండాలని వారందరికీ తగిన వసతులు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# పున్నమి సరస్సులో పుట్టిన వెన్నెల శిల్పం .. శ్రీనిధి శెట్టి!




వెండితెరపై విరిసిన కలువల మాదిరిగా చాలామంది అందమైన కథానాయికలు కనిపిస్తూ ఉంటారు. అందానికి ఉదాహరణలే తప్ప నిర్వచనాలు ఉండవు. ఎవరి అందం వారిది .. ఎవరి ప్రత్యేకత వారిది. విశాలమైన నేత్రాలతో మనసులు కొల్లగొట్టేవారు కొందరైతే, సంపెంగ మొగ్గలాంటి నాసికతో చూపులు కట్టిపడేసేవారు మరికొందరు. చక్కని మందహాసంతో మంత్రం వేస్తూ, ఆకర్షణీయమైన చీరకట్టుతో ఆకట్టుకునేది ఇంకొందరు.
అలా మంత్రముగ్ధులను చేసే అందమైన కథానాయికల జాబితాలో శ్రీనిధి శెట్టి కూడా కనిపిస్తుంది.
నాజూకుతనానికి నమూనాగా కనిపించే శ్రీనిధి శెట్టి, మోడలింగ్ వైపు నుంచి సినిమాలలోకి వచ్చింది. తొలి సినిమా 'కేజీఎఫ్'తోనే సంచలన విజయాన్ని అందుకుంది. అంతేకాదు ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. తన హైట్ వైపు నుంచి ఆమె ఎక్కువ మార్కులు కొట్టేసింది. ఎన్నో ఆఫర్లు ఆమె గుమ్మం ముందుకు తీసుకొచ్చిన సినిమా ఇది. అయినా ఆమె అంగీకరించిన ప్రాజెక్టులు చాలా తక్కువ.
'కోబ్రా' సినిమాతో కోలీవుడ్ కి పరిచయమైన శ్రీనిధి శెట్టి, ఆ తరువాత ' హిట్ 3' సినిమాతో తెలుగు తెరపైకి వచ్చింది. 'హిట్ 3' సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. అంతే కాదు ఇక్కడ ఆమె అభిమానుల సంఖ్య పెరిగేలా చేయగలిగింది. ఆ తరువాత ఆమె తెలుగులోనే సిద్ధూ జొన్నలగడ్డ జోడీగా, 'తెలుసు కదా' అనే సినిమా చేసింది. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు రానుంది.
ఈ నేపథ్యంలోనే ఆమె వెంకటేశ్ సరసన సందడి చేయనున్నట్టుగా కొన్ని రోజులుగా ఒక వార్త షికారు చేస్తోంది. వెంకటేశ్ - త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఒక ప్రాజెక్టు పట్టాలెక్కింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగు మొదలు కానుంది. ఇందులో ఇద్దరు కథానాయికలు ఉంటారట. ఒక కథానాయికగా శ్రీనిధి శెట్టిని తీసుకున్నారని వినికిడి. ఈ జోడీ చాలా బాగుంటుందని అంటున్నారు. అదే నిజమైతే, ఇక్కడ శ్రీనిధి జోరు కొనసాగడం ఖాయమేనని అనుకోవాలి.

## ఈ-కామర్స్ సంస్థలకు
# సోనాక్షి సిన్హా వార్నింగ్



తన ఫొటోలను అనుమతి లేకుండా వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకుంటున్న కొన్ని ఈ-కామర్స్ సంస్థలపై బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన చిత్రాలను వెంటనే తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. తాను తరచుగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటానని, ఆ సమయంలో కొన్ని ప్రముఖ వెబ్‌సైట్లలో తన ఫొటోలను చూసి షాక్ అయినట్లు సోనాక్షి తెలిపారు. తన అనుమతి కానీ, కనీసం సమాచారం కానీ లేకుండా తన వ్యక్తిగత ఫొటోలను వాణిజ్య ప్రకటనల కోసం వాడుకోవడం నైతికంగా సరైంది కాదని ఆమె అన్నారు. "ఏదైనా డ్రెస్ లేదా ఆభరణం నచ్చితే, ఆ బ్రాండ్ వివరాలతో సోషల్ మీడియాలో పోస్ట్ పెడతాను. అంతమాత్రాన నా ఫొటోలను మీ వెబ్‌సైట్‌లో పెట్టుకుని వ్యాపారం చేసుకుంటానంటే అస్సలు ఊరుకోను. వెంటనే నా ఫొటోలు తొలగించండి, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని తన పోస్టులో సోనాక్షి సిన్హా హెచ్చరించారు. సెలబ్రిటీల ఫొటోలను వారి అనుమతి లేకుండా వ్యాపారానికి వాడుకోవడం సరికాదంటూ సోనాక్షి తీసుకున్న ఈ స్టాండ్‌కు పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, సోనాక్షి సిన్హా ఇటీవల 'నికితా రాయ్' అనే సైకలాజికల్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను పలకరించారు. ఆమె సోదరుడు ఖుష్ ఎన్ సిన్హా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్ కీలక పాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో కూడా సోనాక్షి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



# ఈ సినిమాతో ప్రేక్షకులకు పాత రోజులు గుర్తుకు వస్తాయి

**: లిటిల్ హార్ట్స్ కథానాయకి శివానీ నాగారం**

ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశాలున్న సినిమా లిటిల్ హార్ట్స్ అని ఆ సినిమా కథానాయిక శివానీ నాగారం పేర్కొన్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న శివానీ ఇటీవల 'లిటిల్‌హార్ట్స్' సినిమాలో నటించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ పతాకంపై సాయి మార్తాండ్ దర్శకత్వంలో ఆదిత్య హాసన్ నిర్మాతగా ఈ సినిమా రూపొందగా, బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. లిటిల్ హార్ట్స్ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా శివానీ నిన్న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. తాను మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో చిన్నప్పటి స్నేహితుడైన సంగీత దర్శకుడు సింజిత్ ఈ సినిమా కథ గురించి చెప్పినపుడు, ఆ తర్వాత దర్శకుడు సాయిమార్తాండ్ ఈ కథ వినిపించినపుడు తనకు కళాశాల రోజులు గుర్తుకువచ్చాయన్నారు. ఇందులోని ప్రతి పాత్రనీ చాలా బాగా డిజైన్ చేశారన్నారు. హాస్యం ప్రధానంగా, సరదా ప్రేమకథతో ఈ సినిమా సాగుతుందన్నారు. తాను కాత్యాయని అనే అమ్మాయిగా కనిపిస్తానని, ఆ పాత్రలో ప్రేక్షకులు తమని తాము చూసుకుంటారని చెప్పారు. తన జీవితానికి దగ్గరైన పాత్ర కావడంతో చాలా సహజంగా నటించానని శివానీ పేర్కొన్నారు.

# బెల్లంకొండ 'కిష్కింధపురి' ట్రైలర్ వచ్చేసింది..


యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. వినూత్నమైన టైటిల్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, భయానకమైన విజువల్స్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ట్రైలర్ చివర్లో అనుపమ పరమేశ్వరన్ భయపెట్టే లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. బెల్లంకొండ తన పవర్‌ఫుల్ నటనతో మరోసారి మెప్పించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రానికి కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం



వహిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'కిష్కింధపురి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. చిత్రంలోని తీవ్రమైన హారర్ సన్నివేశాల కారణంగా సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమా రన్‌టైమ్ 2 గంటల 5 నిమిషాలుగా ఖరారు చేశారు. ఒక హారర్ థ్రిల్లర్‌కు ఇది సరైన నిడివి అని, కథను ఎక్కడా సాగదీయకుండా ఉత్కంఠగా చెప్పేందుకు ఇది దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం సినిమాలోని హారర్ మూడ్‌ను మరింత పెంచుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'కిష్కింధపురి' థియేటర్లలో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందో చూడాలి.

# రాజమౌళిపై కెన్యా మంత్రి ప్రశంసల వర్షం

భారత్‌కు తిరుగుపయనమైన రాజమౌళి చిత్ర బృందం ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం »%SSMB% 29'. ఈ సినిమాకు సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్‌ను కెన్యా విదేశాంగ శాఖ మంత్రి ముసాలియా ముదావడి స్వయంగా వెల్లడించారు. ఆఫ్రికాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ పూర్తయిందని, చిత్ర బృందం భారత్‌కు తిరుగుపయనమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజమౌళి, ఆయన కుమారుడు కార్తికేయతో పాటు ఇతర ప్రతినిధులతో తాను సమావేశమైన ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. కెన్యాలో సినిమా షూటింగ్ జరుపుకోవడంపై మంత్రి ముదావడి హర్షం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని గొప్ప ఫిలిం మేకర్లలో ఒకరైన రాజమౌళికి గత రెండు వారాలుగా కెన్యా వేదికగా నిలిచింది. తన అద్భుతమైన కథనాలతో, విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన దార్శనికుడు ఆయన" అని ముదావడి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ప్రశంసించారు. ఆసియాలోనే అతిపెద్ద చిత్ర నిర్మాణ సంస్థ తమ దేశంలో షూటింగ్ జరుపుకోవడం



గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. సినిమాకు సంబంధించిన ఆసక్తికర వివరాలను కూడా మంత్రి పంచుకున్నారు. తూర్పు ఆఫ్రికాలోని పలు దేశాల్లో లొకేషన్ల కోసం వెతికిన తర్వాత, రాజమౌళి బృందం కెన్యాను ప్రధాన షూటింగ్ ప్రదేశంగా ఎంచుకుందని ఆయన తెలిపారు. సినిమాలోని ఆఫ్రికా సన్నివేశాల్లో దాదాపు 95 శాతం చిత్రీకరణ తమ దేశంలోనే జరిగిందని స్పష్టం చేశారు. మసాయ్ మారా, నైవాషా, సంబురు, అంబోసెలీ వంటి సుందరమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు వివరించారు.
ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో విడుదల కానుందని మంత్రి ముదావడి వెల్లడించారు. ఇది సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందని, తమ దేశ సౌందర్యాన్ని, ఆతిథ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశమని ఆయన అన్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం భారత్‌కు బయలుదేరినట్లు తెలుపుతూ, ఈ సినిమా ద్వారా కెన్యా కథ ప్రపంచానికి తెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ భారీ బడ్జెట్ చిత్రంలో మహేశ్ బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు.



# ప్రేమతో ...

# అన్నా అన్న పిలుపుతో...

## చిరునవ్వుతో మురిసిపోయే

# "ఫిరోజ్"

- పదవులు...అధికారం కంటే స్నేహానికి విలువ.
- అమ్మ గారాభమే...కోపతాపాలకు దూరం.
- తండ్రి ఎన్. ఎం.డి.ఫరూక్ నాలుగు సార్లు
- మంత్రి పదవులు లభించినా అధికారధర్పానికి ఆమడ దూరం.
- ధనవంతుల కుటుంబం లో జన్మించినా....పేద వారితోనే ముచ్చట్లు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 03:**
అన్నా అనే పిలుపు మాధుర్యంలో ఎంతో కమ్మదనం ఉంటుంది.తోడబుట్టిన వారు కాకపోయినా ప్రేమతో అన్నా అని పిలిస్తే చిరునవ్వుతో మురిసిపోతాడు... పేదవారు,ధనికులు అనే తారతమ్యం లేకుండా అన్నా అని పిలిస్తే చాలు పనులు ఇట్టే అయిపోయాయని ఆయన వీక్నెస్ కనుగొన్నారు. పదవులు అధికారం కంటే స్నేహానికే విలువ ఇస్తాడు.ఊహ తెలిసినప్పటి నుంచి ధనిక కుటుంబంలో జన్మించినా...కుటుంబసభ్యులు రాజకీయాల్లో పెద్ద,పెద్ద పదవులు ఉన్నా ధనికుల తో కాకుండా యుక్త వయసులో అందరితో స్నేహం చేసేవారు.చిన్నతనంలో ఆయనకు ముగ్గురు స్నేహితులతో కలిసి హైదరాబాద్ నగరంలో సెలవుల్లో స్నేహితుల సైకిల్ పై వెళ్ళి ఆడుకుంటూ వారితో ఎలాంటి భేషజాలు లేకుండా హెూటల్స్ కు వెళ్ళి స్నేహితుల కంచాల్లో ఉన్న తినుబండారాలు గుంజుకొని తింటూ సరదాగా గడిపేవాడు.చిరునవ్వులు చిందిస్తూ స్నేహితులతో అధికంగా గడిపేవారని స్నేహితులు చెప్పడం విశేషం.కుటుంబసభ్యులు కు కోట్ల ఆస్తులు,పదవులు ఉన్నా ఏ నాడు అధికారదర్పం లేకుండా రంజాన్ మాసంలో ఖర్జూర పండు,హలీం స్నేహితులందరికీ తినిపించేవారన్నారు.యుక్త వయసు వచ్చేటప్పటికీ తండ్రి మూడు సార్లు మంత్రి పదవులు వచ్చినా స్నేహితులను మరిచిపోకుండా గుర్తుపెట్టుకొని వారన్నారు.మనర్తి కుటుంబంలో జన్మించినా అందరితో కలివిడిగా కలిసిపోయేవారన్నారు.చదువుకునే రోజుల్లో ఎందరో స్నేహితుల సమస్యలు పరిష్కరించి,ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించినా ఏ నాడు బయటికి చెప్పుకోకుండా చిక్కటి చిరునవ్వు మాత్రమే కనిపిస్తుంది.ఆయనతో చదువుకున్న స్నేహితులు కొందరు బెంగళూరు,విదేశాల్లో స్ధపడినా నేటికీ ఎంత బిజీగా ఉన్నా వారితో మాట్లాడుతూ చిన్ననాటి సంగతులు,విశేషాలు నేటికి చెపుతూ స్నేహమంటే ఇదేరా అనిపించుకునే ఎన్.ఎం.డి."ఫిరోజ్" పుట్టినరోజు కు స్నేహితులు దూరంగా ఉన్నా గుర్తుచేసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఆయన సన్నిహితులను కదిలించడంతో చిన్ననాటి సంగతులు కొన్ని పంచుకున్నారు.పదవులు,అధికారం ఉన్నా ప్రేమతో అన్నా అని పిలిస్తే ఏ సమయంలో అయినా స్పందించడం ఆయన నైజం.04..09..1981 జన్మించారు.ధనవంతుల కుటుంబంలో జన్మించడంతో,పెద్ద కుటుంబం కావడంతో అందరూ ఫిరోజ్ ను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. అన్నదమ్ములు సైతం ఫిరోజ్ అంటే ఇష్టపడతారు.తల్లి గారాబం అధికంగా ఉన్నా ఆ మహా తల్లి ప్రేమానురాగాలతో చిన్న నటి నుంచి కోపతాపాలకు దూరంగా ఉంటూ కొట్టినా,తిట్టినా,అరిచినా చిరునవ్వు నవ్వడంతో కోపం మటుమాయం చేసేవాడని తెలుస్తోంది.ఊహ వచ్చినప్పటినుంచి తండ్రి రాజకీయాల్లో పెద్ద,పెద్ద పదవులు వస్తున్నా ఏ నాడు సద్వినియోగం చేసుకోలేదు.చదువు,వ్యాపారంతో రాణించారు.35 ఏళ్ల వయసులో రాజకీయంపై దృష్టి పెట్టారు.హైదరాబాద్ లో వ్యాపారాలు చేసుకుంటూ తండ్రికి చేదోడు వాదోడుగా నిలుస్తూ రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు.కోపం కంటే శాంతమే రాజకీయాల్లో పనికివస్తాయి తెలుసుకున్నాడు.సమస్య ఎంత పెద్దదైనా చిరునవ్వు,శాంతంతో పరిష్కారం చేస్తున్నారు.గత ఎన్నికల్లో ఎన్ని ఆరోపణలు చేస్తున్న పట్టించుకోకుండా గెలుపే ధ్యేయంగా మందు వేసవిని మరిచిపోయి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాలు చేస్తూ,కార్యకర్తలతో కలుస్తూ తండ్రిని మించిన తనయుడులా రాజకీయ తంత్రాన్ని రచించి విజయం అవలీలగా మలుచుకోవడం సఫలీకృతులయ్యారు.చిన్న తనం నుంచి నేటి వరకు ఆయన జీవన శైలిలో మార్పు కనిపించడం లేదు.భయ్యా పుట్టినరోజు వేడుకలకు అభిమానులు,కార్యకర్తలు వాడ,వాడలా బ్యానర్లు కత్తి అభిమానాన్ని చాటుకున్నారు.ప్రధానంగా రక్తదానం గర్భిణి మహిళల కోసం చేపట్టడంతో యువత భారీగా రక్తదానం చేయడానికి సిద్ధం అయ్యారు.పూల మాలలు,గజ మాలలు వేయడానికి ఉత్సాహం చూపించడంతో నంద్యాలలో పూలు దొరకని పరిస్థితి.పూలు దొరకకపోవడంతో కొందరు అభిమానులు కర్నూలు నుంచి తెప్పిస్తున్నట్టు తెలుస్తోంది.ఫిరోజ్ పుట్టినరోజు కు 44 కేజీల భారీ కేకును కార్యకర్తల మధ్య కట్ చేయనున్నారు.అభిమానులు కార్యకర్తల కోసం ఉదయం టిఫిన్,మధ్యాహ్నం బోజన ఏర్పాట్లు చేస్తున్నారు.కేకు కటింగ్ కు ఇబ్బంది లేకుండా స్టేజి ఏర్పాటు చేసి,వేడుకలు తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు శారు.కార్యకర్తలు, అభిమానుల్లో మంచి ఊపు తెచ్చేందుకు డీజే ఏర్పాటు చేశారు.గురువారం ఉదయం 9 గంటల నుంచి కార్యాలయం పూల మాలలు,గజ మాలలు,కేకు కటింగ్,ఈలలు,కేకలు,నృత్యాలతో సందడి,సందడిగా మారనుంది.



